క్లుప్తంగా

పోషక ఆహారం అందించాలి
జెడ్పీటీసీ దశరథ్‌నాయక్


వంట గదిని పరిశీలిస్తున్న దశరథ్‌నాయక్

కడ్తాల్: విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని జెడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఎక్వాయిపల్లిలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన పర్యటించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని మధ్యాహ్న భోజనం వంట గదిని పరిశీలించారు. నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. అంతకు ముందు గ్రామంలోని వైకుంఠధామాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుగుణ సాయిలు, ఎంపీటీసీ ఉమావతి, నాయకులు వీరయ్య, బిక్షపతి, వెంకటేశ్, చంద్రయ్య, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

బాధ్యతల స్వీకరణ



మంచాల: మంచాల నూతన సీఐగా ఆర్.బబ్యా నాయక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో మంచాలలో సీఐగా పనిచేసిన కాశీ విశ్వనాథ్ మీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఇబ్రహీంపట్నం పోలీసు స్టేషన్ పరిధిలోని డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన బబ్యానాయక్ ఇక్కడకు వచ్చారు.

రూ.8 లక్షల ప్రొసీడింగ్ పత్రాల అందజేత

మంచాల: గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తామని మంచాల జెడ్పీటీసీ సభ్యురాలు మర్రి నిత్యనిరంజన్‌రెడ్డి అన్నారు. జిల్లాపరిషత్ నిధుల నుంచి మంచాల మండలంలోని లోయపల్లి, కాగజ్‌ఘాట్, కొర్రవాణి తండాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి రూ.8లక్షల ప్రొసీడింగ్‌లను స్థానిక నాయకులకు సోమవారం ఆమె పంపిణీ చేశారు. కాగజ్‌ఘాట్ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ మరమ్మతులకు రూ. 2.65లక్షలు, లోయపల్లిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంకోసం రూ.2.25లక్షలు, కొర్రవాణి తండాలో సీసీ రోడ్డు నిర్మాణం కోసం రూ.3.10 లక్షలకు సంబంధించిన ప్రొసీడింగ్ అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సభ్యుడు మర్రి నిరంజన్‌రెడ్డి, మండల కోఆప్షన్ మెంబర్ వాజిద్, స్థానిక నాయకులు మోహన్‌నాయక్, చంటినాయక్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన


ఎస్ఐఆర్‌డీ అధికారులను సన్మానించిన నాయకులు

మంచాల: మంచాల మండల పరిధిలోని లింగంపల్లి, కొర్రవాణి తండాలో ఎస్ఐఆర్‌డీ (పంచాయతీ రాజ్) అధికారి డాక్టర్ మాధురి సోమవారం పర్యటించారు. ఆయా గ్రామాల్లో మహిళా సర్పంచ్‌లుగా ఉన్న వినోద, లక్ష్మిని కలిసి మాట్లాడారు. గ్రామాల్లో చెప్పట్టిన అభివృద్ధి కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఆమెతోపాటు మరో అధికారి వాణి, ఎంపీఓ తేజ్‌సింగ్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కోదండరామ్‌ను కలిసిన నాయకులు

తుర్కయంజాల్: గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరామ్‌ను సోమవారం అబ్దుల్లాపూర్‌మెట్ మండలానికి చెందిన పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఉద్యమకారుల ఫోరం కన్వీనర్ కొంతం యాదిరెడ్డి, హయత్‌నగర్ మండల మాజీ జేఏసీ చైర్మన్ కందాల బల్‌దేవ్‌రెడ్డి తదితరులు కోదండరామ్‌ను కలిసినవారిలో ఉన్నారు.

యువజన సంఘాల ఆధ్వర్యంలో..

కడ్తాల్: ఎమ్మెల్సీగా ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరామ్‌ను తెలంగాణ యువజన సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోల రాఘవేందర్ సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. కోదండరామ్‌ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

మహేందర్‌కు సన్మానం

తలకొండపల్లి: బీజేవైఎం రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా మహేందర్ నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేవైఎం రాష్ట్ర అదనపు కార్యదర్శి నీలకంఠం పాండు ఆధ్వర్యంలో తలకొండపల్లి మండల బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు సోమవారం మహేందర్‌ను కలిసి ఘనంగా సన్మానించారు. ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారడాయన పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఈ పదవి అప్పగించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మహేష్, మండల అధ్యక్షుడు శ్రీకాంత్, విద్యార్థి పరిషత్ నాయకులువెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పనులు పూర్తయ్యేనా?

ఏళ్లుగా పూర్తికాని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మినీ స్టేడియం, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ భవనాలు | ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, ప్రజలు | నూతన ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యేపై గంపెడాశలు

ఇబ్రహీంపట్నం: బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అప్పటి మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రారంభించిన అభివృద్ధిపనులకు సంబంధించిన నిర్మాణాల శిలాఫలకాలు, అసంపూర్తి నిర్మాణాలు వెక్కిరిస్తున్నాయి. యేండ్లు గడుస్తున్నా నిర్మాణాలు పూర్తికాకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.


స్లాబ్‌కే పరిమితమైన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవనం

అసంపూర్తిగా డిగ్రీ కళాశాల భవనం

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని వినోభానగర్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సొంత భవన నిర్మాణానికి విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ నుంచి 2016లో రూ.2.25 కోట్లు మంజూరయ్యాయి. ఈ భవన నిర్మాణానికి అదే ఏడాది డిసెంబర్ నెలలో అప్పటి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన కూడా చేశారు. పాలకుల, అధికారుల, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో ఏడేళ్లు కావస్తున్నా భవనం నిర్మాణం అసంపూర్తిగానే ఉంది. ఇటీవల మరో రూ.30 లక్షల నిధులు మంజూరుకావడంతో ఆ పనులను తిరిగి ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనంలో షిఫ్ట్ పద్ధతిలో డిగ్రీ కళాశాల తరగతులు కొనసాగుతుండటంతో ఇటు ఇంటర్, అటు డిగ్రీ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కనీసం ఈ విద్యాసంవత్సరం ప్రారంభానికైనా నూతన భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ఉపాధ్యాయులు, విద్యార్థులు కోరుతున్నారు.

శిలాఫలకంతో సరి

ఇబ్రహీంపట్నంలో సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల డిగ్రీ కళాశాల భవనానికి అప్పటి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేసి ఏడేండ్లు గడిచింది. ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ నుంచి రూ.30 కోట్ల అంచనాతో ఈ భవనాన్ని నిర్మించనున్నట్లు అప్పట్లో తెలిపారు. డిసెంబర్ 2016లో ఈ భవనానికి శంకుస్థాపన చేసినప్పటికీ దీని నిర్మాణ పనులు ఇప్పటివరకు ప్రారంభం కాలేదు.

స్లాబ్‌కే పరిమితం

ఇబ్రహీంపట్నం పాత బస్టాండ్ వద్ద ఉన్న గోదాంలను తొలగించిన స్థలంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సొంత భవన నిర్మాణానికి ఫిబ్రవరి 2022లో అప్పటి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. మంజూరైన రూ.1.50 కోట్ల డీఎంఎఫ్‌టీ నిధులతో గ్రౌండ్ లెవెల్ స్లాబ్ వరకు నిర్మాణం చేసి వదిలిపెట్టారు. తిరిగి పనులు ప్రారంభం కాలేదు. అలాగే స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద రూ.3 కోట్లతో మినీ స్టేడియం, స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఫిబ్రవరి 2022లో అప్పటి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. అయితే ఆ పనులు ఇప్పటికీ ప్రారంభం కాలేదు.

నూతన ప్రభుత్వం దృష్టి సారించేనా..?

అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇబ్రహీంపట్నం నూతన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిపై నియోజకవర్గ ప్రజలు గంపెడాశలు పెట్టుకున్నారు. అభివృద్ధి పనుల విషయంలో ఆయన రాజీపడరని అంటున్నారు. కాబట్టి గత ప్రభుత్వంలో అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలు, శంకుస్థాపనలకే పరిమితమైన పనులపై ఎమ్మెల్యే మల్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి పనులు పూర్తిచేయించాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు



వినోభానగర్‌లో నిర్మిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు 2016లో శంకుస్థాపన చేసినప్పటికీ నేటికీ నిర్మాణం పూర్తికాలేదు. దీంతో జూనియర్ కళాశాలలో షిఫ్ట్ పద్ధతిలో డిగ్రీ కళాశాల కొనసాగుతుండటంతో విద్యార్థులతోపాటు అధ్యాపకులు ఇబ్బందులు పడుతున్నారు.

– సంజీవరెడ్డి, ఏబీవీపీ నేత, ఇబ్రహీంపట్నం

అందుబాటులోకి తేవాలి



అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఇబ్రహీంపట్నానికి డిగ్రీ కళాశాల మంజూరైంది. జూనియర్ కళాశాల భవనంలో షిఫ్ట్ పద్ధతిలో కొనసాగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వమైనా నిర్మాణం పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలి.

– శాంతికుమార్, బీజేవైఎం నేత, ఇబ్రహీంపట్నం

పనులు ప్రారంభించాలి



2022లో ప్రారంభించిన ఈ భవన నిర్మాణ పనులు మొదటి అంతస్తు స్లాబ్, పిల్లర్ల వరకు చేసి వదిలిపెట్టారు. ప్రస్తుతం ఇరుకైన అద్దె భవనంలో కొనసాగుతున్న సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నూతన భవన నిర్మాణం త్వరగా పూర్తిచేయాలి.

– భాస్కర్, బీఆర్ఎస్ నేత, ఇబ్రహీంపట్నం

పూర్వ విద్యార్థుల సమ్మేళనం


గునుగల్ ఉన్నత పాఠశాల 1989–90 బ్యాచ్ విద్యార్థులు

యాచారం: మండల పరిధిలోని గునుగల్ ఉన్నత పాఠశాలకు చెందిన 1989–90 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సోమవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో సమావేశమయ్యారు. సమ్మేళనంలో రెవెన్యూ శాఖలో ఉన్నతాధికారిగా విధులు నిర్వర్తిస్తున్న పూర్వ విద్యార్థి కూడా పాల్గొన్నారు. పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. గునుగల్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయించుకున్నారు.

నేడు రాంనుంతల జీపీ కార్యాలయం ప్రారంభం

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం రాంనుంతల గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని మంగళవారం ప్రారంభించనున్నట్లు రాంనుంతల గ్రామ సర్పంచ్ సోన శ్రీనునాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొంటారని ఆమె తెలిపారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

మంచాల: మండలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు మంగళవారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పర్యటించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నేత కొంగర విష్ణువర్ధన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని లింగంపల్లి, బండలేమూర్‌లో ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే పర్యటించి పలు అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు తప్పక హాజరుకావాలని కోరారు.

మౌలాఅలీ దర్గాలో గంధం ఉత్సవాలు

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం చెరువుకట్టపై ఉన్న హజరత్ మౌలా అలీ దర్గా గంధం ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. దర్గా కమిటీ సభ్యులు ఎండీ రఫీ ఆహ్వానం మేరకు స్థానిక మైనార్టీ నాయకులు అబ్దుల్ లతీఫ్, ఎండీ.జమీర్, వార్డు మెంబర్ చింతకింది వీరేష్ ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. మరో రెండురోజుల పాటు ఉర్సు జరుగనున్నట్లు తెలిపారు. ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని మౌలా అలీని ప్రార్థించినట్లు లతీఫ్ ఈసందనర్భంగా తెలిపారు.

మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు

షాద్‌నగర్ ట్రాఫిక్ సీఐ రవీందర్‌నాయక్


మాట్లాడుతున్న ట్రాఫిక్ సీఐ రవీందర్‌నాయక్

ఆమనగల్లు: మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని షాద్‌నగర్ ట్రాఫిక్ సీఐ రవీందర్‌నాయక్ సూచించారు. పిల్లలు వాహనాలు నడిపి ప్రమాదాలు చేస్తే పిల్లలతో పాటు బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం పాఠశాల ఆవరణలో ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రవీందర్‌నాయక్ మాట్లాడుతూ.. మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలు చేస్తే వాహనాల యజమానులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆయన కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనంపై ఇద్దరికంటే ఎక్కువమంది ఎక్కరాదని సూచించారు. అనంతరం రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించిన కరపత్రాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. అన్ని పత్రాలు కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అనసూయ, లెక్చరర్ కృష్ణయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాండు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దశలవారీగా ఆరుట్ల అభివృద్ధి

సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి


బస్‌షెల్టర్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న నాయకులు

మంచాల: గ్రామాభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆరుట్ల సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. వాటర్‌షెడ్ నిధులు రూ.10లక్షలు, గ్రామ పంచాయతీ నిధులు రూ.20లక్షలతో ఆరుట్లలో సోమవారం బస్ షెల్టర్ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో ప్రజలందరి సహకారంతో ఆరుట్లను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోయామన్నారు. మండలంలోనే ఆరుట్ల మేజరు గ్రామ పంచాయతీ అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో భవిష్యత్‌లో కూడా అధిక నిధులు తీసుకువచ్చి గ్రామ అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జంగయ్య గౌడ్, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాస్, రమేష్, పీఏసీఎస్ డైరెక్టర్ జనార్ధన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, వార్డుసభ్యులు గాలమ్మ, రమేష్, మమత, సద్దాం, కవిత, వెంకటేష్, ఆండాలు, స్వప్న, శివ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములు కండి

సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి


ప్రొసీడింగ్ అందజేస్తున్న సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి

కడ్తాల్: పార్టీలకతీతంగా అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు (కడ్తాల్ సర్పంచ్) గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని వడ్డెర కమ్యూనిటీ భవన నిర్మాణానికి.. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు పోతుగంటి రాములు ప్రత్యేక నిధుల నుంచి రూ.5 లక్షలు మంజూరయ్యాయి. సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ నిధులకు సంబంధించిన ప్రొసిడింగ్‌ను స్థానిక నాయకులతో కలిసి సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి వడ్డెర కులస్తులకు అందజేశారు. సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, వార్డు సభ్యులు, నాయకలు భిక్షపతి, రాంచంద్రయ్య, యాదయ్య, జంగయ్య, గండికోట యాదయ్య, శ్రీను, బాలయ్య, నర్సింహ, నాగార్జున, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలివ్వండి


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

యాచారం: మండల పరిధిలోని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి.అంజయ్య ఆధ్వర్యంలో ప్రజలు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. అంజయ్య మాట్లాడుతూ.. మండల పరిధిలోని చింతుల్ల, చింతపట్ల, చౌదర్‌పల్లి, యాచారం, నందివనపర్తి, మొండిగౌరెల్లి తదితర గ్రామాల్లోని ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి సర్టిఫికెట్లు కూడా ఇచ్చారని అన్నారు. వెంటనే సర్వే చేసి పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. అంతకు ముందు చింతపట్ల గ్రామంలో ఇంటింటి సర్వే చేసి ఇళ్ల స్థలాలు లేని పేదలను గుర్తించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుష్ప, జంగయ్య, రాములు, పాండు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాం

- చంద్రధన సర్పంచ్ కుమార్
- రూ.5.50 లక్షల సొంత నిధులతో పంచాయతీ ముఖద్వారం నిర్మాణం


పంచాయతీ ముఖద్వారాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్

తలకొండపల్లి: గత ఐదేళ్లలో గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించినట్లు సర్పంచ్ బక్కి కుమార్ అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.కోటితో పల్లె ప్రకృతి వనం, నర్సరీ, వాటర్ ఫిల్టర్, హైమాస్ట్ లైట్లు తదితర పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. సోమవారం మండల పరిధిలోని చంద్రధనలో సర్పంచ్ బక్కి కుమార్ తన సొంత నిధులు రూ.5.50 లక్షలతో.. తాత బక్కి బాలయ్య, తండ్రి బక్కి చెన్నయ్య (వీఆర్ఏ)ల జ్ఞాపకార్థం నిర్మించిన గ్రామ పంచాయతీ ముఖ ద్వారాన్ని తన తల్లి బక్కి వెంకటమ్మతో కలిసి ప్రారంభించారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం మంజూర్ చేసిన రూ.కోటితో నిర్మించిన పల్లె ప్రకృతి వనం, నర్సరీ, వాటర్ ఫిల్టర్, హైమాస్ట్ లైట్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలను వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, స్థానిక నాయకులతో కలిసి సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ కుమార్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం మంజూర్ చేసిన నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు చెప్పారు. ప్రజలందరి సహాయ, సహకారాలతో ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు కింద దీన్‌దయాళ్ జాతీయ పురస్కార్ అవార్డు కూడా అందుకున్నట్లు సర్పంచ్ చెప్పారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుధాకర్, కార్యదర్శి ప్రవీణ్ కుమార్, వార్డు సభ్యులు కృష్ణవేణి, రాజు, సనీత, వెంకటేష్, చైతన్య, రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ రాములు, డాక్టర్ ప్రసాద్, నర్సింహగౌడ్, రవీందర్‌రెడ్డి, సుభాష్, జంగయ్య, కుమార్, శివశంకర్, మనోహర్, అయ్యప్ప, శేఖర్, ఉదయ్, రమేశ్, ప్రశాంత్, రవి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

మంచాల: ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికులను తక్షణమే నియమించాలని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం మంచాల మండల పరిధిలోని పెరికిరాల తండా పాఠశాలలో తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో పారిశుద్ధ్య సమస్యతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు, డీఏలు చెల్లించాలన్నారు. అదేవిధంగా రంగాపూర్ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలల్లో క్యాలెండర్లు పంపిణీ కూడా చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా కార్యదర్శి సుమలత, మండల బాధ్యులు మోహన్‌కుమార్, సౌజన్య, వెంకటేష్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన పిగ్లీపూర్ సర్పంచ్


ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు

అబ్దుల్లాపూర్‌మెట్: మండలంలోని పిగ్లీపూర్ గ్రామ సర్పంచ్ కోటా రాధా లక్ష్మారెడ్డి సోమవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ బండారి లక్ష్మమ్మ, వార్డు సభ్యులు ఎర్రయ్యయాదవ్, కుమార్, ప్రీతి జంగయ్య, పోచయ్యయాదవ్, కోఆప్షన్ సభ్యులు రాంచంద్రారెడ్డి, ఐలయ్యయాదవ్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 100మంది నాయకులు మల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు.

కులగణన నిర్ణయం హర్షణీయం

టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్

కడ్తాల్: కులగణన చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించడం హర్షణీయమని టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కేంద్రంలో అధికారంలోకి రాగానే అన్ని రాష్ట్రాల్లో కులగణన చేపడతామని ఇటీవల ప్రకటించడంతో.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణనకు సంబంధించిన ప్రక్రియను ప్రారంభించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారని తెలిపారు. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, నాయకులు నర్సింహ, బీచ్యానాయక్, భాస్కర్ రెడ్డి, హన్మానాయక్, లక్ష్మయ్య, చందోజీ, లక్ష్మన్, యాదగిరిరెడ్డి, కృష్ణ, శేఖర్‌గౌడ్, ప్రభు, బిక్కు, రాజేశ్, శ్రీను, ఇమ్రాన్, పురుషోత్తం, మహేశ్, నరేశ్, శ్రీశైలం, రమేష్ తదితరులు ఉన్నారు.